క్లుప్తంగా

రోడ్డు పనులకు శంకుస్థాపన


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

మందస: హంసరాళి పంచాయతీ మందవూరులో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పార్టీ సీనియర్ నాయకులు గొడు కురా, సవర నీలకంఠం, ఉప సర్పంచ్ సవర రమేష్, నాగేశ్వర బృందావన్, సుందరరావు, గౌడ మోహన్, కొంకడాపుట్టి సర్పంచ్ మజ్జి కుమారచంద్ర, నాగేశ్వర జయరాం పాల్గొన్నారు.

ఘనంగా వైదిక సదస్సు


మోహనరావుశర్మను సత్కరిస్తున్న సంఘ సభ్యులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ సూదికొండలో వీరభోగ వసంతరాయల ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైదిక సదస్సును మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందస నుంచి విచ్చేసిన వేదపండితుడు తామాడ మోహనరావుశర్మను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి, కార్యదర్శి విష్ణమాస్టర్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ బాలకృష్ణ, కొండపల్లి అర్జున్, సోపింటి ఆనందరావు, హేమంబర్ మాస్టర్, బొంతల దాసు, లక్కోజు శ్రీను పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక

నందిగాం: నందిగాం పంచాయతీ కొండపేటకు చెందిన పలువురు టీడీపీ అభిమానులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ముగడ సూరయ్య, ముగడ సింహాచలం తదితరులు వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కాపుతెంబూరు వచ్చిన అచ్చెన్నాయుడు వద్దకు కొంత మంది మాయమాటలు చెప్పి తీసుకెళ్లారని.. అక్కడకు వెళ్లాక టీడీపీ కండువాలు కప్పారని అన్నారు. అయితే మాకు అన్ని విధాలా మేలు చేస్తేన్న జగనన్న పార్టీలో ఉండాలనే కోరుకుంటున్నామన్నారు.

ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా నాగసుశీల



కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా మాస్టర్ ఆఫ్ గైనకాలజిస్టు పూర్తి చేసిఉన్న డాక్టర్ అన్నెపు నాగసుశీలను ప్రభుత్వం నియమించింది. ఈమెకు పూర్తి బాధ్యతలు అప్పగించేందుకు ప్రయత్నిస్తామని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చెప్పారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


రెయ్యిపాడు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో తేజ్‌భరత్

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండలంలో సార్వత్రిక ఎన్నికలకు అవసరమైన పోలింగ్ కేంద్రాలను పలాస ఆర్డీఓ తేజ్ భరత్ మంగళవారం పరిశీలించారు. గోవిందపురం, దేవునల్తాడ, పాతటెక్కలి, యూఆర్‌కేపురం, రెయ్యిపాడు, తేరపల్లి, కొండవూరు, బెండి, మహాదేవిపురం, పెద్దబొడ్డపాడు కేంద్రాల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. తహసీల్దార్ బి.అప్పలస్వామి ఉన్నారు.

సామాజిక తనిఖీకి సహకరించాలి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని 21 పంచాయతీల్లో ఉపాధి, గృహ నిర్మాణం, పింఛన్లు తదితర అంశాలపై నిర్వహించబోయే సామాజిక తనిఖీకి ప్రజాప్రతినిధులు, వేతనదారులు సహకరించాలని ఏపీ స్టేట్ ఎస్సార్పీ దాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడారు. ఏపీడీ చల్లా శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు, ఇచ్ఛాపురం, కవిటి ఏపీవోలు పి.శ్రీనివాసరావు, భాస్కరరావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

ఇచ్ఛాపురం: మున్సిపల్ సాధారణ సమావేశాన్ని బుధవారం ఉదయం నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి మంగళవారం తెలిపారు. సభ్యులందరూ విధిగా హాజరు కావాలన్నారు.

అతివల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


వజ్రపుకొత్తూరు రూరల్: సభకు హాజరైన మహిళలు


సోంపేట: సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


సోంపేట: హాజరైన మహిళలు


వజ్రపుకొత్తూరు రూరల్: మహిళలకు చెక్ అందజేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, పేరాడ తిలక్

- అసరా సభలో మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: అతివల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. వజ్రపుకొత్తూరులో వైఎస్సార్ క్రాంతి పథం (సెర్ప్) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అసరా సంబరాల్లో ఆయన మాట్లాడారు. మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, అసార, చేయూత, చేదోడు తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. అక్కచెల్లమ్మల ముఖంలో ఆనందం చూడాలన్నదే సీఎం జగన్ ఉద్దేశమని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు మహిళల అభివృద్ధి నచ్చదని విమర్శించారు. గత ఎన్నికల ముందు అక్కచెల్లెమ్మలకు పసుపు కుంకుమ పేరుతో చెల్లని చెక్కులను చేతిలో పెట్టిన చరిత్రహీనుడు చంద్రబాబు అని విమర్శించారు. సీఎం హోదాలో చంద్రబాబు, మంత్రి హోదాలో లోకేషులు ప్రజాధనాన్ని లూటీ చేస్తే.. గ్రామస్థాయిలో జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజల నుంచి పథకాల పేరుతో దోచుకున్న విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. ప్రజలను జలగల్లా పట్టిపీడించిన టీడీపీ నాయకులను ప్రజలు గత ఎన్నికల్లో మట్టి కరిపించి ఓ మూలన కుర్చోబెట్టారని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్న టీడీపీ నాయకులను మరోసారి ఓడించి రాష్ట్రంలో ఆ పార్టీ పేరు వినిపించకుండా చేయాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు ఊకదంపుడు మాటలు తప్పా జిల్లాకు చేసింది ఏమీ లేదన్నారు. కేవలం రైల్వే స్టేషన్‌లో స్టీల్ బెంచీల ఏర్పాటుకు పరిమితమయ్యారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ మాట్లాడుతూ.. చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రస్తుతం ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు మంగళం పడేస్తారన్నారు. టీడీపీకి అధికారం కట్టబెడితే పెత్తనందారీ వ్యవస్థ రాజ్యమేలుతుందని, అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధిని ఆకాంక్షించే సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు అసరా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ ఉప చైర్మన్ పాలిన శ్రావణి, ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు, వైస్ ఎంపీపీ వంక రాజు, నాయకులు బమ్మిడి మోహన్‌రావు, మహిళ సమైఖ్య అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, ఏపీఎం జంబావతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వెలుగు సీసీలు, సీఎఫ్‌లు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి జైకొట్టాలి

సోంపేట: రాష్ట్రంలో పేద ప్రజలకు అండగా నిలిచిన సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు జైకొట్టి ఆదరించాలని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియా విజయ కోరారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అధ్యక్షతన సోంపేట మేజర్ పంచాయతీలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2014 ఎన్నికల్లో రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తరువాత హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన విషయాన్ని మహిళలు గుర్తు చేసుకోవాలన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీచేయక పోవడంతో మహిళా సంఘాలు అప్పుల ఊబిలో చిక్కుకోవడం జరిగిందన్నారు. వడ్డీలు కట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో రుణ మాఫీ చేసిన విషయాన్ని గమనించాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల ముఖాల్లో చిరునవ్వులు నింపే జగనన్నకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చారన్నారు. గ్రామ స్థాయిలో సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, ఫ్యామిలీ డాక్టర్ సేవలు ఇంటి వద్దకే వస్తున్నాయన్నారు. గతంలో సామాజిక పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేసేవారని.. ఇప్పుడు ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటివద్దకు వలంటర్ వచ్చి పింఛన్ మొత్తాన్ని అందజేస్తున్నారన్నారు. ఎన్నికలు సమీస్తున్నందున ప్రతిపక్ష పార్టీలు చెప్పే కల్లబొల్లి హామీలను నమ్మవద్దన్నారు. ప్రజల కోసం నిరంతరం తపించే జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో బి.వెంకటరమణ, వెలుగు ఏపీఎం రమణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, పాతిన శేషగిరి, బట్టి మాధవరావు, పిన్నింటి ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, పార్టీ నాయకులు మల్లా వెంకటరమణ, అమర లోకనాథం, బైపల్లి రామారావు, కోట్నీ శ్రీనివాసరావు, మర్ల శంకరరావు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్


సంతబొమ్మాళి: హాజరైన అక్కచెల్లమ్మలు

సంతబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలంతా సీఎం జగన్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో వారు మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. లబ్ధి పొందిన ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు తోడుగా ఉండాలని కోరారు. మీ కుటుంబానికి మంచి జరిగితే మాకు ఓటేయాలని ఈ సందర్భంగా కోరారు. టీడీపీ పరిపాలనలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు పాలనకు.. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు మధ్య తేడాను మహిళలు గమనించాలన్నారు. టీడీపీ పాలనలో పింఛన్ కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు నేరుగా ఇంటికే వలంటీర్ పింఛన్ తెచ్చి అందిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలు నడుం బిగిస్తే రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు పారిపోతారన్నారు. మూలపేట పోర్టు నిర్మాణం పూర్తయిన వెంటనే 75 శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలను ఇస్తామని సీఎం జగన్ పోర్ట్ పనుల శంకుస్థాపన సభలోనే ప్రకటించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 1523 మహిళా సంఘాల గ్రూపులకు రూ. 10.60 కోట్లు చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెళ్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీలు నక్క చింతామణి, పి.తులసమ్మ, నందిగాం ఎంపీపీ ఎస్. శ్రీరామ్మూర్తి, కోటబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, పి.రవి కుమార్‌రెడ్డి, కె.సతీష్, తంగి బాబూరావు, మార్పు నాగభూషణ రావు, ఎంపీడీవో ఉమాసుందరి, ఏపీఎం సూర్యనారాయణ ఉన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకున్న ప్రభుత్వం


భవనం పనులకు భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లను ఆదుకున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏటా రూ. పది వేలు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని చెప్పారు. విజయ దుర్గా మోటార్ యూనియన్ నూతన భవనం నిర్మాణానికి సోంపేటలోని దుర్గగుడి సమీపంలో మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ నగిరి ప్రభావతి, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, విజయ దుర్గా మోటార్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ


వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్‌లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజశేఖర్‌రెడ్డి పాలన స్వర్ణయుగమన్నారు. అటువంటి పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు చూస్తున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని ప్రగతి పథకంలో నడుపుతున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెళ్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీలు నక్క చింతామణి, పి.తులసమ్మ, నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, పి.రవి కుమార్‌రెడ్డి, కె.సతీష్, తంగి బాబూరావు, మార్పు నాగభూషణరావు ఉన్నారు.

ఆడుదాం-ఆంధ్రాతో క్రీడాస్ఫూర్తి


ఖోఖో మహిళల విభాగంలో విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

టెక్కలి: ప్రభుత్వం నిర్వహించిన 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడలు గ్రామ స్థాయిలో ప్రతీ ఒక్కరిలో క్రీడాస్ఫూర్తిని కలిగించాయని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. ఇటీవల టెక్కలిలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రీడల్లో విజేతలైన వారికి మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ఎంతో మందికి వివిధ క్రీడల్లో ఆడాలని సంకల్పం ఉన్నప్పటికీ ఎటువంటి అవకాశం లేకపోవడంతో వారంతా నిరాశకు గురయ్యేవారని పేర్కొన్నారు. అటువంటి వారికి ఆడుదాం-ఆంధ్రా క్రీడలు ఎంతో క్రీడాసక్తిని కలిగించాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి, ఎంఈవోలు డి.తులసీరెడ్డి, డి.చిన్నారావు, నాయకులు చింతాడ గణపతి, అనంతయ్య, వి.తవిటయ్య, పి.శ్రీను, కె.కామేష్, ఎం.శంకర్, ఎస్.అప్పలస్వామి, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు, పీడీలు పాల్గొన్నారు.

పలాసలో అభివృద్ధి ఫలాలు

- అభివృద్ధి పనుల ప్రారంభంలో మంత్రి సీదిరి అప్పలరాజు


అదనపు భవనాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, నాయకులు

కాశీబుగ్గ: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పలాస నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రూ.5.50 కోట్లుతో నిర్మించిన అదనపు భవనాలు, ఇతర విభాగాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంటపట్టణాల మధ్యలో ఉన్నటువంటి సామాజిక ఆస్పత్రి ఇరుకైన గదులతో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. ఇప్పుడు 'నాడు-నేడు' పథకంతో సర్వాంగ సుందరంగా మార్చుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతంలో పరిస్థితులు తెలుసుకుని రూ.50 కోట్లతో కిడ్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. అలాగే వెంకటాపురం, అక్కుపల్లి, బుడంబో, సిరిపురం, మందస, గోవిందపురం, వజ్రపుకొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సైతం అభివృద్ధి చేశామన్నారు.పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో మూడు ప్రాంతాల్లో అర్బన్ హెల్త్‌సెంటర్లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. వీటితో పాటు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, నాయకులు పానిల శ్రీనివాసరావు, హనుమంతు వెంకటరావుదొర, ఏఎంసీ పి.వి.సతీష్, శంకర్ పండా, గుజ్జు జోగారావు, ఎస్ సింహచలం, బల్ల శ్రీనువాస్, పోతనపల్లి హరిప్రసాద్, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సుశీల పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

వజ్రపుకొత్తూరు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పాలిన శ్రావణి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె. రమేష్‌కుమార్ పట్నాయక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఇంటర్మీయెట్ విద్యార్థి ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రావణిని, ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వృద్ధ దంపతులకు ఇల్లు అప్పగింత

కోటబొమ్మాళి: పెద్దహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు జోకి హరినాథం, లక్ష్మీకాంతంలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులకు చెందిన ఇంటిని అప్పగించినట్లు కోటబొమ్మాళి తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ మంగళవారం తెలిపారు. తమ కుటుంబసభ్యులకు చెందిన ఇంటిని తమకు కేటాయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఇటీవల దంపతులు దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. ఈ మేరకు వీరికి గ్రామంలో ఒక ఇల్లును అప్పగించాలని ఈనెల 29న జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం డీటీ ఆర్.మధు, ఆర్ఐ శివరామక్రిష్ణ, వీఆర్వో బి.విశ్వనాథం గ్రామానికి వెళ్లి దంపతులకు ఇంటిని అప్పగించినట్టు తహసీల్దార్ చెప్పారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

కంచిలి: కొల్లూరు సచివాలయం పరిధి సిర్తలి గ్రామంలోని శ్మశాన వాటికకు వెళ్లేందుకు సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. మండల పరిషత్, పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 5 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణ చేస్తారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేత పైల లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు ఉన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సోంపేట: సోంపేట పట్టణంలోని రేకుల కాలనీలో ఉన్న హనుమాన్ ఆలయ వార్షికోత్సవాన్ని స్థానికులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. పట్టణంలో మేళతాళాలతో శోభాయాత్ర నిర్వహించారు.

తోడ్పాటు అభినందనీయం

కవిటి: ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు అందించే ఆర్థిక, విద్యా సంబంధమైన తోడ్పాటు అభినందనీయమని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం కవిటి కాలేజీ ఆవరణలో 2023-24 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న 90 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రగడ వెంకటరమణ వితరణగా అందించారు. వివిధ పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కంచిలి: ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ కనబరుస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. కేసరపడ సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 వైద్యశిబిరాన్ని ఎండీడీవో నీరజ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.

'తిలక్, శ్రీనివాస్‌లను విమర్శించే అర్హత లేదు'


మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు.

నందిగాం: వైఎస్సార్‌సీపీ నాయకుల కాళ్లు పట్టుకొని బతిమిలాడుకున్న పినకాన అజయ్‌కుమార్‌కు పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్‌లను విమర్శించే స్థాయి లేదని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని పార్లమెంటు నియోజకవర్గ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మంగళవారం విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లు మండలానికిరాని అచ్చెన్నాయుడు ఇప్పుడు వచ్చి ప్రజలకు ఏదో చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సర్పంచ్‌లకు పలు హామీలు ఇస్తున్న అచ్చెన్న గతం సర్పంచ్‌ల చెక్‌పవర్‌రద్దు చేసిన విషయం ఎవరూ మర్చిపోలేదన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, అంబోడి విష్ణు, కణితి నారాయణమూర్తి, చిన్ని జోగారావు, పోలాకి మోహనరావు, తమిరె రాజు ఉన్నారు.